# పూజారి పున్నయ్య

మా ఊరికి దక్షిణ దిశగా ఒక పెద్దగట్టు ఉంది. ఆ గట్టు మొగిలో ఒక శివాలయం. అది పాతదీ పాడుబడ్డది.

గర్భగుడిలో చీకటి కాపురం ఉంది!

చీకటి కాపురం ఉండే ప్రతి యింటికి అతిథులు — గబ్బిలాలు, పాలెపురుగులు — ఈ పాతబడ్డ శివుడి కొంపలోకి ప్రవేశించటంలో లోకేశ్వర నిలయమని ఏమీ మొగమాటం చూపలేదు.

తలమునిగే అప్పులుచేసి, తీర్చే విధానం లేక, మొగం బయటికి చూపలేక ఇంట్లో దాక్కున్న దరిద్రుడులాగా ఉన్నాడు ఆ గుడి ఆసామి ఆ కటిక చీకటిలో—

ఆయన పెత్తిన మన్ను, దుమ్ము!

చీకటి, శివుడు, మన్ను, దుమ్ము, గబ్బిలాలు, పాలెపురుగులు—వీటితో పాటు, నిర్భాగ్యుడైన ఒక భక్తుని ఆత్మకూడ ఆ పరమేశ్వరునికి పహారా తిర్గుతుంటుందని ప్రతీతి. అందువల్ల ఈ గుడిలోపలకు తొంగి చూడటానికే ఎవరికీ గుండెలు చాలవు. ఎవరూ ఆ గుడివంక తొంగిచూడకపోవటంవల్ల ఆ గుడి పాతది, పాడుబడ్డది అయ్యింది.

ఆ గట్టుమీదకు కట్టెలకు వచ్చేవారు మోపుల బరువు దింపుకొని కాసేపు గుడి బయట కూర్చొని అలసట తీర్చుకుంటారు. వాళ్ళలో వాళ్లు ఈ పాతగుడి పాతకథ చెప్పుకొని వాళ్ళదోవన వాళ్ళు పోతారు.

వాళ్లు చెప్పుకొనే కథ.........

* * *

పున్నయ్యభార్య సీతమ్మ నిజంగా ఆమె రూపురేఖల్లోను గుణసంపత్తిలోను ఆది సీతమ్మే! అందువలే పున్నయ్య భార్యను దేవతలాగా కొల్చేవాడు. కోరినవి, కోరనివి తెచ్చేవాడు. ఇంటిపని చేస్తే ఒంటికి ఏం ముప్పు వస్తుందో అని, కంటికి రెప్పలాగా ఆమెచుటూ ప్రతిక్షణం కాసుకొనేవాడు అద్దంలోని మొగంలాగా మాటిమాటికి చూసుకొనేవాడు.

పున్నయ్యకు చెప్పుకోదగ ఆస్తిపాస్తులు లేవు. కాని, ఉన్నవాటిని పెంచకుండా తిన్నా ముంచుకుపోయే యిబ్బంది ఏమీ వుండదు. ఎందుకంటే తినేవాళ్ళు అప్పటికి వారిద్దరు మాత్రమే కాబట్టి—

భార్య కాపురానికి వచ్చిన కొన్నాళ్ళకి సంక్రాంతి—ఒకనాడు సీతమ్మకు అన్నం సహించక కంచం ముందునుంచి లేచేసరికి, గాబరాలో వైద్యుడింటికి పరుగెత్తబోయి, భార్య వారించేసరికి ఆగిపోయాడు.

ఆనాటి సాయంత్రం సీతమ్మకు ఇంటిలోని ఫలహారాలు ఏమీ సహించక దొడ్లోని దానిమ్మచెట్టు కాయకోసి, ఉప్పు కారం కలుపుకొని తింటుంటే ఏమీ అర్థంకాక నిలదీసి అడిగాడు చెప్పమని.

ఆడవాళ్ళకు పులుపుమీద మనస్సు ఎందుకు కలుగుతుందో—మొగవాడు, అనుభవం లేనివాడు కాబట్టి—పున్నయ్యకు అర్థం కాలా.

సీతమ్మ సిగ్గుతో, "మీరు నాన్న కాబోతున్నారు" అనేసరికి—అతను ఆనందంలో ఉక్కిరి బిక్కిరైపోయి ఏమీ చేయబోయినా తిక్కిరి బిక్కిరిగా కన్పించింది.

## ఆరిగె రామారావు

ఇప్పుడు సీతమ్మ వట్టిమనిషి కాదు ఆమెను ఏపనీ చేయనీయడు, గదిలోంచి బయటికి రానీయడు. గదిలోపల కాలు క్రిందపెట్టనీయడు. భార్యకు సకల ఉపచారాలు చేస్తాడు.

భర్త పిచ్చికి అమాయకత్వానికి సీతమ్మ తనలో తాను నవ్వుకొనేది. అపురూపంగా చూసే భర్తను పొందినందుకు మురిసిపోయేది.

సీతమ్మకు నిండు నెలలు—

పున్నయ్యకు పండుకలలు!

ఒకనాటి అర్ధరాత్రి మంత్రసాని అవసరం కలిగింది.

తొలిచూలు కాన్పు.

సీతమ్మ బాధతో గిలగిలలాడి పోయింది పున్నయ్య కాలుకాలినపిల్లి అయ్యాడు.

తెల్లారింది. సీతమ్మబాధ ఎక్కువైంది. ఎండ ఎక్కింది.

ఊరిలోకల్లా పెద్దడాక్టరును తీసికొచ్చాడు పున్నయ్య. డాక్టరు రకరకాల మందులు, ఇంజక్షను వాడాడు. పున్నయ్య డబ్బును నీళ్ళలాగా ఖర్చుచేశాడు భార్యను బ్రతికించుకోటానికి—

ఇరుగు పొరుగు వాళ్ళు, తెలిసినవాళ్ళు, తెలియనివాళ్ళు వచ్చారు. సీతమ్మకు గుణ్ణపు వాతం పుట్టింది. డాక్టరు పెదవి విరుపుతో, పున్నయ్య నడుం విరిగినట్లయింది. కూలబడ్డాడు.

సంధ్య వేళ.

అందరి యిండ్లలో దీపాలు వెలిగాయి. పున్నయ్య ఇంటి దీపం ఆరిపోయింది. పున్నయ్య జీవనజ్యోతి ఆరిపోయింది.

కటిక చీకటి!

కన్నీటి జడి!

* * *

ఆనాటినుండి పున్నయ్య బ్రతుకే మారిపోయింది చీకటి గదిలో కూర్చుని భార్య నగలను, చీరెలను మాటి మాటికి చూస్తూ, సీతమ్మతో గడిపిన మధుర రాత్రులను తల్చుకొని, ఆ మహోయిలాలు శ్రీకర రూపాన్ని మనస్సులో మల్చుకొని. కన్నీరు కార్చేవాడు. బంధువులు, స్నేహితులు అనేకమంది వచ్చి, అనేక విధాల ఓదార్చి, మరల వివాహం చేసికొమ్మని తమకు తోచిన సలహాలు ఇచ్చేవారు, దేనికీ బదులు చెప్పేవాడు కాదు పున్నయ్య.

మనశ్శాంతి లేక బాధపడుతున్న పున్నయ్య ఒకనాటి సాయంత్రం గట్టుమీదకు వెళ్ళాడు మూసి ఉన్న గుడితలుపులను తెరిచాడు—కాంతిహీనమై ఉన్న శివలింగాన్ని చూసి—ధూళిధూసరితమైన ఆదిదేవుణ్ణి తన కన్నీటితో అభిషేకం చేశాడు—తన హృదయాన్నే నైవేద్యంగా సమర్పించాడు ఆత్మజ్యోతిని వెలిగించాడు—గుడి గంటను గణ గణమనిపించాడు—

పున్నయ్య పాతబడ్డ శివాలయంలో కోల్పోయిన మనశ్శాంతిని కనుగొన్నాడు.

ఆ నాటినుండి పున్నయ్య పూజారి పున్నయ్య అయ్యాడు. ఊరివారంతా గుడిని పున్నయ్యగుడి అని అన్నారు.

పాతగుడిని పునర్నిర్మించుటకు చాల డబ్బు ఖర్చుచేశాడు. తనదగ్గరవున్న డబ్బుతో బీదప్రజలకు అనేకరకాల దానధర్మాలు చేశాడు. అతడు చేసే మంచికార్యాలకు ఊరివారెంతగానో అతణ్ని పొగిడేవారు. పున్నయ్యఅంటే అందరికీ మంచిగౌరవ భావం ఏర్పడింది. ఎవరు ఏది అడిగినా అది లేదనక ఇచ్చివేసేవాడు. తన కవసరంలేని వస్తువులన్నింటిని అమ్మివేశాడు. చాల క్లిష్టంగా జీవించటం మొదలుపెట్టాడు.

దానధర్మాలకు ఎముక లేని అతనిచేయి అర్థాంగి నగలనుమాత్రం ముట్టలేదు. వాటి విలువ ఎట్లా లేదన్నా అయిదారు వేలను మించుతుంది. ప్రతి ఉదయం లేచినవెంటనే భార్యనగలపెట్టె మూత తెఱచి, నమ్రభావంతో చేతులు జోడించి, తన్నువీడి పోయిన పవిత్రమూర్తిని మనస్సులో స్మరించుకొనేవాడు.

సాయంత్రమవగానే బాగా తోమిన రాగిబిందెతో నీళ్ళు తీసికొని. పూజసామగ్రి ఒక పళ్ళెరంలో పెట్టుకొని గుడికి బయలుదేరేవాడు. పూజపూర్తిచేసి, ఎవరైనా భక్తులువస్తే వారికి తీర్థప్రసాదాలు ఇచ్చి కాసేపు గుడిబయట కూర్చుని. చీకటి వలువిడిల వదలనంత గాఢంగా కమ్ముకున్న తర్వాత మెల్లగా ఊరిలోకి బయలుదేరేవాడు.

పున్నయ్య జీవనప్రవాహం నిలకడగా, నిశ్చలంగా సాగుతోంది.

ఒకనాటి సాయంత్రం పున్నయ్య ఆది దేవాల్యానకు బయలుదేరాడు.

ఊరికొసలను దాటుతున్నాడు

"నమస్కారమండీ పూజారిగారు—"

ఒక స్త్రీ మధురకంఠం విన్పించింది.

తల ఎత్తి చూశాడు.

ఇటునుండి ఊరిచివరి పెంకుటిల్లు. అట నుండి ఊరి మొదటి పెంకుటిల్లు.

పున్నయ్యకు గుర్తున్నవరకు ఈ వాలు సంవత్సరాలలో ఆ పాత ఇంటితాళం నిన్నటివరకు తీసిలేదు.

నివాసయోగ్యం కాని ఇంటిగుమ్మంలో చిరునగవుతో, వినయంగా చేతులు జోడించిన ఒక రూపసి కంఠస్వరమది!.

ఊహించని చోట, అపరిచిత స్త్రీ కంఠం లోని చనువుకు, నమస్కరించిన అందమైన చేతులకు ఏం సమాధానం చెప్పాలో తెలియక తన్నుకాదన్నటు వడివడిగా ఆ యింటెని దాటిపోయాడు.

ఆ యింటిలోపలనుండి ఒక పురుషుని గుబురుతల, కోరమీసాలు, ఎఱ్ఱజీరలకండ్లు- గుమ్మంలో నిల్చొన్న స్త్రీవీపు వెనుకనుండి- బయటరోడుమీదకు తొంగిచూచాయి.

"ఆశే నే సిట్టే!" అన్నాడు కోరమీసాల వ్యక్తి.

"పాపం, అమాయకుడులాగా వున్నాడు" సిట్టి అంది.

"అమాయకుడు కాబట్టే—"

ఈ మాట భావగర్భితంగా ఉంది!

"ఏమో పాపం—"


గొంతులో జాలి!

"పాపం గీపం అంటూ కూనుంటే ఇక పని అయినట్టే—ఊఁ పదపద—" అంటూ తొందర చేశాడు.

ఇందాకటి సింగారానికి మెఱుగులుదిద్ది బయలుదేరింది సిటి.

ఇక్కడ ఈ సిట్టి, కోరమీసాలవ్యక్తి! ఎవరో మనవి చేస్తాను.

కోరమీసాలవాడిపేరు గంగడు. వాడి కోరమీసాలు చూసి, కత్తిచివరులాంటి చూపులుచూసి, గంగడికి 'రౌడీగంగడు' అని బిరుదుఇచ్చారు—ఎవరో వాడికి బిరుదులు చెప్పలేనివారు. గంగడికి రౌడీకుండవలసిన లక్షణాలన్నీ ఉన్నాయి. ఆ పాతకొంప వాడి తండ్రి ఆస్తి. అడపాదడపా అత్తారింటికి అంటే జైలుకు—వెళ్తుతూ వస్తూ మనస్సు మళ్ళినప్పుడల్లా పుట్టినఊరికి దర్శనమిచ్చి పోతుంటాడు. వచ్చేటప్పుడల్లా ఇలాగే ఏ సిటినో, పాటినో వెంట వేసుకొని మరీ వసాడు.



మహాభినిష్క్రమణము

చిత్రకారుడు : పి. నాగేశ్వరరావు, (సత్తెనపల్లి)

# ★ పూజారి పున్నయ్య ★

మసకచీకటి పేరుకొని కటికచీకటి అవాలని ప్రయత్నిస్తోంది; కాని, గుడి వెనుక చంద్రోదయం, నక్షత్రకాంతి—ఆ ప్రయత్నాన్ని కొనసాగనీయలేదు.

పూజ ముగించి పున్నయ్య కూర్చున్నాడు. తను ఈ గుడికి పూజారి అవటానికి ముందుకూడ ఈ గుడి పాడుబడ్డదే! ఎందువల్ల ఈ గుడి పాడుబడింది? ఇప్పుడిప్పుడు ఊరి వాళ్లు ఇక్కడకు వస్తున్నారు. అంతకుముందు ఎవరూ దీనివంకేమా సేవారు కాదు. తన తర్వాత మరల ఈ గుడి దిక్కు మొక్కు లేనిదౌతుందేమో? ఏమో ఎవరుచూశాగు?

ఇంతలో చంద్రోదయంతోపాటు ఇందాకటి టి వెలుగుకిరణంలాగా వచ్చింది. ఆమె ఇందాక దోవలో నమస్కరించిన స్త్రీ అని పున్నయ్య గుర్తించాడు.

తీర్థప్రసాదాలు ఇయ్యటం ముగిసింది. పున్నయ్య యిచ్చిన తులసీదళాలను అతి భక్తిగా కండకద్దుకొని, ముడిలోని మల్లెలతో నేస్తం కలిపించింది.

"ఏం స్వామిగారు, ఇందాక నమస్కరించినా—ఏమీ మాటాడకుండా వెళ్లిపోయారు. భక్తురాలిమీద కోపమా?"

కంఠంలో ఎంతతీపి! ఎంత చనువు!

"అలాగా! నాకు సరీగా వినపడలేదు. ఎవరినో అనుకొన్నాను." గుడితాళం చేతులు బొడ్లో దోపుకొంటూ అన్నాడు.

"మీరు వెళ్ళే దోవలో నేకదా నాయిలు. మీ పాదధూళితో ఒకసారి నాయింటిని పావనం చేయకూడదు? ఏవైనా రెండు మంచిమాటలు చెప్పి నా జన్మ తరింపజేయండి."

ఆ మాటల్లో భక్తి—ఇహ లోకంమీద విరక్తి—

"అదెంతపని. అలాగే వస్తానమ్మా" మాటవరసకి అన్నాడు.

దోవన పడుతున్నాడని ఆశపడ్డది సిటి.

ఇద్దరూ ఊరిలోకి బయలుదేరారు.

గట్టుక్రింద మిణుకు దీపాలకాంతి ఊరి ఉనికిని తెలుపుతోంది.


వెన్నెట్లో చిన్న చిన్న బండలను గెంతుతూ, తన ప్రక్కగా వస్తోన్న సిట్టిని పరకాయించి చూశాడు. నున్నటి రాళ్ల మీదుగా వాగు సెలయేటి గురుకొచ్చింది.

సిట్టి ముడిలోని మల్లెలు, సిట్టి కట్టుకున్న తెలటచీర, సిటి నున్నటి చెంపలు—వెన్నెల వెలుగులో మెరుస్తోన్నాయి.

తన సీతకు మల్లెపూలంటే ఎంతఇష్టం!

ఏమిటి తన ఆలోచనలు ఈరోజు ఇలా సాగుతున్నాయి? వెన్నెల మహిమా? వాలు సంవత్సరాలనుండి వెన్నెల కాస్తూనే ఉందే! నిశ్శబ్దరాత్రా? ఎన్ని నిశ్శబ్దనిశలు గడచిపోలేదు! ఏకాంతమా? కాదు. కాదు—కాంతా సమీపమా!

సిట్టి ఒక చిన్నగుట్టను దాటబోయి, దాటలేనట్లు తూలి, ముందుకు పడబోయి పున్నయ్యమీద పడింది. పున్నయ్య సిట్టిని గట్టిగా పట్టుకున్నాడు.



పింగాణీ పాత్రపై బుద్ధుని చిత్రం
ఫొటో: ఎన్. గిరిధర్

"అమ్మయ్యా—" అంటూ మీదకు వాలింది.

సందిటో సుందరి.

తలలోని పూలు తెస్తోన్న మత్తువనం.

వెన్నెలకాంతిలో మెరుస్తోన్న సిట్టి చెంపనున్నవనం.

పున్నయ్య—పురుషుడు కాబట్టి—ఒళ్లు పులకరించింది.

నాలు సంవత్సరాల తర్వాత స్త్రీస్పర్శ-
మధురస్మృతుల గుంపు—
తీయటి భావాలో ముంపు—
తమాయించుకొన్నాడు—
పట్టువిడుపు.
గట్టుదిగారు—
రోడ్డుమీదకొచ్చారు.

రోడ్డుదీపం మసక కాంతిలో సిటిని మరొకసారి చూడాలనిపించింది. చూశాడు.

తెలనాగు!

వర్షాకాలపు నాగు!

ఏమిటి విచిత్రం ఈ రోజు. తనిలా మారిపోతున్నాడు?

ఏమిటీ ఆకర్షణ?

నిగ్రహానికి, ఆకర్షణకు సంఘర్షణ—

ఏమిటో తనకే తెలియటంలేదు.

సిటి ఇంటిముందు ఆగారు.

"లోపలకు దయచేసారా? కాసిని మంచి తీర్థం పుచ్చుకుంటారా?"

ఆహ్వానాన్ని కాదనలేక పోయేటంత


## తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయ కమేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని ఆరోజాకారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి చూపు మాంద్యము, కాడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో గుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులెన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ధారమ్" మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండివివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి. "వీనస్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్యవిధానప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు పగాచికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ధారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తినికొనవచ్చును. వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

ధర: 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగ్ను పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

Venus Research Laboratory (A.P.W)
P. O. Box No. 587, Calcutta.

బలహీనుడైపోయాడు. పున్నయ్య బలమైన నరాల చివరను మెలిపెట్టింది పిట్టి అందం!

ఇంటికి తాళం.

తన చీరకొంగున మూరు తాళం చెవి.

గోత్రం అందక పిట్టి ఎగురుతోంటే— పున్నయ్యకు చూడ ముచ్చటగా, అదోక మారిదిగా ఉంది.

లోపలకు వెళ్లారు.

తలుపు వేసిన చప్పుడు.

మన కథకు అక్కడ అడ్డంగా తలుపు పడింది; అంతవరకే తెలుసు కాబట్టి—

లోపల ఏం జరిగిందో?

ఊహించాలి—

ఊహించటానికేముంది?

వయస్సుగత్తె వయ్యారం ముందు— ఎక్కడో చీకటి సుయ్యారంలో వాలు సంవత్సరాలనుండీ నిద్రిస్తోన్న పున్నయ్య పురుషత్వం ఆవలించి, ఒళ్ళు విరుచుకొని వుంటుంది!

వగలాడి వలపుకాయల దరి పున్నయ్య వివేకం తలవంచుకొని వుంటుంది!

పున్నయ్య నైతికపతనం ప్రారంభమై వుంటుంది!

* * *

ముచ్చటగా మూడవనాటిరాత్రి పది గంటల సమయాన—

మసకగా వెన్నెల కాస్తున్నప్పుడు—

మంచు కురుస్తూ పాడిని తడి చేస్తున్నప్పుడు—

గుడివెనుక పచ్చగన్నేరు చెట్ల నీడల్లో—

పున్నయ్య కౌగిలింతల్లో పిట్టి కరిగిపోతున్నప్పుడు—

గుడిగోడల దగ్గర దాక్కున్న కీనీడ నుండి ఒక మట్టిబెడ్డ పిట్టి జబ్బను తాకింది.

అంతవరకు ఏమరుపాటులో ఉన్న పిట్టి పున్నయ్య కౌగిలింత విడిపించుకొని నిల్చొంది. పమిట కొంగును తలమీద ముసుగు వేసుకొంది.

ఎక్కడికి అన్నట్లు చూచాడు పున్నయ్య. పట్నం దారి వైపు చూపించింది.

"ఎందుకు?"

"అంతే—"

రెండో బెడ్డ "ఏమిటిజాగు" అన్నట్లు పిట్టి నెత్తిమీద మొట్టికాయ కొట్టింది.

"అర్థం కావటంలా—"

"నిదానంగా అదే అర్థమౌతుందిలే!"

మాటలో నిర్లిప్తత్వం!

"అంతే—"

"అంతే—"

పున్నయ్యను ఆశ్చర్యంలో ముంచి, గుడిగోడ నీడలో కలసిపోయింది పిట్టి.

మరుక్షణం గుడిముందు గుడ్డి దీపం కాంతిలో రెండు ఆకారాలు తటుక్కున మెరిశాయి.

పున్నయ్య ఒక్క అంగలో ఆ ఆకారాల ముందు నిల్చున్నాడు.




రెమీ హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గం॥ల వరకు వినండి.

పెట్టె ప్రక్కన కోరమీసాల వ్యక్తి.

ఆవ్యక్తి చంకలో జాజికాయ పెట్టె.

అది పున్నయ్య భార్య నగలపెట్టె.

పున్నయ్య పంచప్రాణాలు ఆ పెట్టె.

మధురస్మృతులతో నిండిన పెట్టె.

పున్నయ్య బొడ్లో తడుముకున్నాడు ఇంటి తాళం చెవులకొరకు.

ఎక్కడున్నాయి?

పున్నయ్య పిట్టి ముద్దుల మైకంలో ఉన్నప్పుడు మాయమైపోయాయి.

పున్నయ్యకు అప్పటికి తెలిసింది — జరిగిన మోసం, తనుపడిన గోతిలోతు!

పున్నయ్యలో ఆవేశం పొంగింది.

కసి, జరిగినమోసం, కోపం, పిట్టి అసలు రంగు—అతన్ని గట్టిగా ఊపాయి.

ఒక్క ఊపులో గంగడిమీద కలియబడాడు కాని ఇట్లాంటి పోట్లాటల్లో ఆరితేరిన రౌడీ గంగడు ముందు పున్నయ్య ఏపాటికి గంగడు తోసిన తోపుకు పూజారి క్రింద పడ్డాడు. క్రిందపడ్డ పున్నయ్య నెత్తి మీద ఒక పెద్దరాయి పడింది.

వేడిరక్తం చిమ్మింది.

బిగించిన పిడికిలి.

కనిచూపు.

తుదిశ్వాస.

అంతే...

"చచ్చాడేమో —" గాబరాతో పిట్టి పున్నయ్యమీదకు వాలబోయింది.

"మరీ మంచిది—"

ఎంత తేలికగా అన్నాడు!

గంగడు పిట్టి చేయిపట్టుకొని లాగాడు. ఇద్దరూ పట్నం దారివైపు ముసురుకున్న చీకటిలో కలిసిపోయారు.

గుడి ముందు భక్తుడి శవం!

గుడిలోపల ఈ ఘోర చర్యను తిలకిస్తున్న త్రినేత్రుడు!

లోకపాలకుడు!

కాని ఏం చేస్తాడు?

రాతి (గుండె) దేవుడు!

★